నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 3 | సంచిక: 181 | గురువారం, 24అక్టోబర్, 2024 | పేజీలు - 4 | వెల : 3/-




# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- 1998-99 సంవత్సరానికి చెందిన బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**- బోధించిన గురువులను ఘనంగా సన్మానం చేసి విద్యార్థులు జ్ఞాపకాలను నెమరువేస్తున్నారు**



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మండలం బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశాన్ని బుధవారం ఎంపీఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. 1998-99 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమాలతో పూర్వ విద్యార్థులు ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో స్థిరపడ్డ విషయాలను ఒకరికొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సార రాజు, సుధారాణి స్వప్న రేఖ శ్రీనివాస్ విష్ణువర్ధన్ రెడ్డి బిక్షపతి, పూర్వ విద్యార్థులు మంగయ్య తులసి కుమార్ కృష్ణ నాగేష్ ప్రభాకర్ రెడ్డి దయాకర్ సంతోష్ వరలక్ష్మి భాగ్యరేఖ నీలిమ అరుణ సునీత తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో కనీస సదుపాయాల కల్పనకు కృషి



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక శాసనసభ్యులు గౌరవనీయ చింతా ప్రభాకర్ సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ సప్న ప్రసాద్ తెలిపినారు. సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అక్కడి విద్యార్థులతో సమావేశం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా అధ్యాపకుల బోధన పైన సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాల సమస్యలను ప్రధానంగా కళాశాలకు మహిళా హాస్టల్ ఏర్పాటుకు ,కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటుకు తక్షణంగా కృషి చేస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి ఎప్పుడైనా తాను అండగా ఉంటూ నిరంతరంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వార్డు మెంబర్లు ఇతర సభ్యులు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్ధులు అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# విద్యాపకుల సామర్థ్యము పైననే కళాశాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఇంటర్నల్ క్వాలిటీ అశ్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో, క్రీస్ప్ సహకారంతో కళాశాల అధ్యాపకులకు సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడంలో నైపుణ్యాలను పెంపొందించుటకై ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రిస్ప్ కు చెందిన శ్రీ అఖిల్ సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడంలో భాగంగా సంస్థకు సంబంధించి విజన్, మిషన్ , స్వాట్ అనాలసిస్, వ్యవస్థ లక్ష్యాలు, వ్యూహాల గురించి అధ్యాపకులకు వివరంగా వివరించడం జరిగింది. అదేవిధంగా కళాశాల సంస్థాగత అభివృద్ధి ప్రణాళికలో ఏ ఏ అంశాలుంటాయి వాటిని ఏ విధంగా అధ్యాపకులు అభివృద్ధి చేయవలసి ఉంటుంది వీటి ప్రాధాన్యత క్రమాలు ఏమిటి అనే అంశాలకు సంబంధించి అధ్యాపకులకు శిక్షణను ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ కి ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వివి మల్లిక, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోండి

**- ఉపాధ్యాయ కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి**



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: కరీంనగర్ ఉపాధ్యాయ కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి చేగుంట మండలంలోని రెడ్డిపల్లి,వడియారం, చేగుంట పాఠశాలలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని,గతంలో నేను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి తృతీయ స్థానంలో నిలిచానని, ఈసారి కూడా కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటానని , ఈసారైనా నన్ను ఆశీర్వదించి శాసనమండలికి పంపాలని వారు కోరారు.

ఈ ఈ కార్యక్రమంలో నాగరాజు,రఘుపతి, సురేందర్, రాధ,సరస్వతీ శారద ,ఉమామహేశ్వరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబనికి 5 వేల ఆర్థిక సాయం : తాజా మాజీ సర్పంచ్ మైలారం శ్యాములు



తూప్రాన్ రామాయంపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా రామయంపేట మండలం కాట్రియాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మద్ది రాములు కాట్రియల గ్రామపంచాయతీలో గత 30 సంవత్సరాలుగా వాటర్ మాన్ గా పనిచేస్తున్నాడు అనారోగ్యం మరణించడం జరిగింది. టమాతో ఐదు సంవత్సరాలుగా పనిచేస్తూ వాటర్ పనిచేస్తున్నా చాలా మద్ది రాములు మరణించడం చాలా బాధాకరమని తాజా మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్ తో పాటు పలువురు వార్డు మెంబర్లు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బిల్లం సాయి రెడ్డి, కొత్త రాజేందర్, కొప్పుల రాజిరెడ్డి,చాకలి శ్యాములు ,తిరుపతి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

# మానవత్వానికి మరో పేరు మన్నె సాయి చరణ్

**- అనారోగ్య బాధితులకు ఆపన్న హస్తం పలువురి మన్ననలు**



కొల్చారం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వడె రాజు: మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయపేట గ్రామానికి చెందిన మన్నే సాయి చరణ్... కొల్చారం మండలంలో ఏ నోట విన్నా అతని పేరే వినిపిస్తుంది... ఇటీవల కాలంలో రాజకీయ, కుల మత, వర్గ భేదాలు లేకుండా చనిపోయిన కుటుంబాలకు, దివ్యాంగులకు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికసాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపన్నాహస్తం అందించి ఆదుకుంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. అంతే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించేలా పండగ ఉత్సవాలకు, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు, వినాయక మండపాలకు , ఆర్థిక సాయం చేసి నిండు మనస్సుని చాటుకున్నాడు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేటలో ఎమ్మెస్సార్ యువసేన సమితిని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. భవానీ నవరాత్రుల పురస్కరించుకుని రంగంపెట నవరాత్రులు పూజలు అమ్మవారి మండపం కొరకు ఉత్సవ కమిటీ సభ్యులకు 50వేల రూపాయలు అందజేశారు. అప్పాజీ పల్లి గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలకు 25వేల రూపాయలు, పోతంశెట్టి పల్లి గ్రామంలో దుర్గ భవాని ఉత్సవాలకు 30 వేల రూపాయలు, దేవుని వెంకటాపూర్లో దుర్గ భవాని సంబరాలకు 20వేల రూపాయలు అందజేశారు. అలాగే రంగంపేటలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు 1 లక్షా 11 వేల ఒక వంద 11 రూపాయల విరాళం ప్రకటించారు. 23 సంవత్సరాల యువకుడు రాజకీయరంగంలో అన్ని వర్గాలతో కలుపుకొని పోతున్నాడు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో పాటు మండలంలో ముఖ్య రాజకీయ నాయకులతో కలుపుకొని పోతున్నాడు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థుల చదువులు ఎట్లా సిఎం గారు?

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు
- ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి




వాస్తవ తెలంగాణ దినపత్రిక ప్రతినిధి పవన్ సంగారెడ్డి,. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి హెచ్చరించారు ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులతో కలిసి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కలెక్టరేట్ గేటు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో పరమేశ్వర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని అన్నారు గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ , అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని దత్తు రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇసాక్,అశోక్,ప్రసాద్,ప్రవీణ్,లింగం తదితరులు .

# బిజేపీ సభ్యత్వం లో పాల్గొన్నా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి...

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద జరిగినా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్ ,సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతమ్‌చెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు సురేందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ రమేశ్ ,నరేందర్ రెడ్డి ,మహిళా మోర్చా నుండి జ్యోతి ,శైలజ, బువనేశ్వరి ,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అయోడిన్ ఉప్పు ప్రాధాన్యతపై అవగాహన సమావేశం

బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి, మహిళలకు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను డాక్టర్ నిర్మల రెడ్డి వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



# నైపుణ్యం ఉంటే ఉపాధి మీ చెంతే గీతం 'రోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'లో స్పష్టీకరించిన అతిథులు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఎంపిక చేసుకున్న ఒక సాంకేతికత, అంశం లేదా రంగంలో భావి ఇంజనీర్లు నైపుణ్యం సాధిస్తే, ఉపాధే వారిని వెతుక్కుంటూ వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'రోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'ని బుధవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాంకేతిక చర్చ, ప్రాజెక్టుల ప్రదర్శనను కూడా ఏర్పాటుచేసి, విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశ్రమ పోకడపై అభ్యాసం, ఆవిష్కరణలు, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. టొమాటో పూర్వ సాంకేతికాభివృద్ధి ఇంజనీరు జి.బి. హర్షవర్ధన్, లేస్ అకాడమీ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరసింహ మిక్కిలినేని, స్కేలార్ ఆర్గానిక్ గ్రోత్ స్పెషలిస్ట్ స్వరూప్ వీఐటీబీ, కేఎల్ సాఫ్ట్-వేర్ ఇంజనీర్ వసంత కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతలు, కెరీర్ వృద్ధి. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్ స్కేప్-పై వారి నైపుణ్యాన్ని పంచుకున్నారు. సాఫ్ట్-వేర్ రంగంలో ట్రెండింగ్ టెక్నాలజీలు, ఇంటర్న్-షిప్, జాబ్ మార్కెట్ -లపై అవగాహన కల్పించడమే గాక, విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న సాఫ్ట్-వేర్ ఆధారిత ప్రాజెక్టులను ప్రదర్శించి, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను చాటి చెప్పారు. ప్రాజెక్ట్ ఎక్స్ పో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. మొత్తంగా, ఈ వేడుకలో పాల్గొన్న వారు వృత్తిపరమైన పరిచయాలను పెంచుకోవడానికి, తాజా సాంకేతిక పోకడలపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

# బాలికపై సీఐ అత్యాచారయత్నం..

వరంగల్ జిల్లాలో ఓ బాలికపై సీఐ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు కావడం కలకలం రేపుతోంది. వరంగల్ వడ్డేపల్లిలోని పీజీఆర్ లేక్‌వ్యూ టవర్స్‌లో ఉంటున్న రవికుమార్.. కాజీపేట సీఐగా పనిచేస్తున్నారు. సీఐ ఉంటున్న ఫ్లోర్‌లోనే ఓ బాలిక కుటుంబం నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో.. అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఫ్రెండ్‌తో మాట్లాడుతున్న ఆ బాలికను చూసిన సీఐ రవికుమార్.. అతనితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించి.. అతన్ని పంపించి ఇంట్లోకి రావాలని బెదిరించారని బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భయంతో బాలిక సీఐ ఇంట్లోకి వెళ్ళగా.. బెడ్‌రూంలోకి లాక్కెళ్లినట్లు చెప్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అత్యాచారయత్నం చేయడంతో సీఐ నుంచి తప్పించుకున్న బాలిక.. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో.. కాజీపేట పోలీస్ స్టేషనల్ ఫిర్యాదు చేశారు. కంప్లైంట్ స్వీకరించిన కాజీపేట పోలీసులు.. సీఐ రవికుమార్‌పై లైంగిక వేధింపులు, పోక్సో కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే.. బాలిక ఆరోపణలను తీవ్రంగా ఖండించారు సీఐ రవికుమార్. బాలిక దారి తప్పినట్లు అనిపించడంతోనే హెచ్చరించేందుకు ప్రయత్నించినట్లు చెప్తున్నారు. అపార్ట్‌మెంట్ కారిడార్‌లో ఓ యువకుడితో బాలిక మాట్లాడుతుండగా మందలించానన్నారు అటు.. సీఐ రవికుమార్ ఫ్యామిలీ సైతం బాలిక ఆరోపణలపై మండిపడుతున్నారు. తమ కూతురు.. బాలిక ఇద్దరూ క్లాస్‌మేట్స్ కావడంతో ఆ చనువుతో తమ భర్త బాలికను మందలించారని.. దీనిలో వేరే ఉద్దేశ్యం లేదంటున్నారు సీఐ సతీమణి. ఇక.. ఘటనపై కేసు నమోదు చేసినప్పటికీ.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పూర్తిస్థాయి విచారణ చేసేందుకు కాజీపేట పోలీసులు రంగంలోకి దిగారు.

# రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

బొల్లారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామికవాడలోని రాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 9, 100 రూపాయల మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందజేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్ రెడ్డికి పరిశ్రమ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం, సంగారెడ్డి జిల్లాలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ రెండు విడుదల చేయలేకపోవడం సరికాదని తెలిపారు అధికారులు విన్నవించిన వాటిక లేదని ఆరోపించారు కలెక్టర్ ఏవో పరమేశ్వర్ కు వినతిపత్రం సమర్పించాం. విద్యార్థులకు పిఎంఆర్ మెంట్ లేకపోవడంతో విద్యార్థులు ఎలా చదువుకోవాలి %అఅ% అనేది గవర్నమెంట్ కు తెలవాలని ఆయన తెలియజేశారు. రెండు మూడు లక్షలు జీతాలు లేపుతున్న గౌన్లను ఉద్యోగస్తులు లేదని ఆయన తెలిపారు ఇలాంటి అప్పుడు విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా అన్ని ప్రీవియస్ రెంటు విద్యార్థులకు జీతభత్యాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు

# అయోడిన్ ఉప్పు ప్రాధాన్యతపై అవగాహన సమావేశం



బొల్లారం,జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి, మహిళలకు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను డాక్టర్ నిర్మల రెడ్డి వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు



తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు అక్రమార్కులపై కొరడా ఝులిపించారు. మెడికల్ షాపుల్లో నిరంతర దాడులు నిర్వహిస్తూ%ొ% అక్రమ నిల్వలతోపాటు అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలో 9 ప్రాంతాల్లో సోదాలు జరిపిన అధికారులు.. పలు మెడికల్ షాపుల్లో అక్రమ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ఈఎస్ఐ హస్పటల్ మెడిసిన్స్ అక్రమ మార్గంలో మెడికల్ స్టోర్స్‌కు తరలిస్తున్నట్లు సోదాల్లో తేలింది. కరీంనగర్ శ్రీనివాస మెడికల్ స్టోర్‌లో 4.87లక్షల ఈఎస్ఐ మెడిసిన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మురిళీరావు అనే ఈఎస్ఐ డిస్పెన్సరి ఉద్యోగి చేతివాటం తెలుస్తోంది. ఇక బైంసాలో లైసెన్స్ లేకుండా మెడిసిన్స్ విక్రయిస్తున్న దుకాణాలపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలకు సిద్ధమైయ్యారు. మరోవైపు సికింద్రాబాద్ వారసిగూడ భార్గవి మెడికల్ స్టోర్స్‌లో 54 రకాల గడువు ముగిసిన మెడిసిన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మలక్‌పేట్లో నిషేధిత న్యూట్రేషన్ మెడిసిన్‌ను సీజ్ చేశారు. ఈ నెల 15 నుంచి 22వరకు జరిగిన దాడుల్లో 9.15లక్షల మెడిసిన్స్ సీజ్ చేశారు అధికారులు. ఇటీవల కొన్ని మెడికల్ షాపుల్లో కొన్ని రకాల మందుల విక్రయాలు విపరీతంగా పెరిగాయి. ఈ విషయంపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు రంగంలోకి దిగి సోదాలు నిర్వహించారు. అక్రమంగా మందులు అమ్మకాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

# గుమ్మడిదల లో వీధి కుక్కల దాడి లో గొర్రెలు మృతి

- రైతుకు అండగా సిజిఆర్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం
- జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడద నుండి గ్రామాలను కాపాడాలని విజ్ఞప్తి
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- స్థానిక నాయకులు, మండల వెటర్నరీ డాక్టర్ తో కలిసి రైతు కుటుంబాని పరామర్శ





**గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:** వీధి కుక్కల దాడుల్లో గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆవేదన చెందారు. సంబంధిత రైతుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన తూపతి కృష్ణ గొర్లకోటంపై మంగళవారం అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు తీవ్రంగా దాడి చేయగా 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.. మరికొన్ని గొర్రెలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి మండల వెటర్నరీ డాక్టర్ అరుణ స్థానిక నాయకులతో కలిసి బాధిత రైతును పరామర్శించారు. రైతుకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామాల్లో ఏ వీధి కుక్కల దాడి తీవ్రంగా నెలకొందని అన్నారు. గతంలోనూ కానుకుంట మంబాపూర్ గుమ్మడిదల తదితర గ్రామాల్లో వీధి కుక్కల దారులో మనుషులు గాయపడడమే కాక పదుల సంఖ్యలో పశువులు మృతి చెందాయని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఈ వీధి కుక్కల బెడద నుండి గ్రామాలను రక్షించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సొసైటీ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి రామక్కపేట నారాయణరెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి,సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, నల్తూరి యాదగిరి, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత పేట అభివృద్ధిలో వివక్షత



(హనుమంతునిపాడు అక్టోబర్ 23 ) ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం వీరరాంపురం గ్రామంలో గత పది సంవత్సరాలుగా దళితపేట అభివృద్ధి పట్ల అధికారులు అధికారములో ఉన్న రాజకీయ పార్టీలు నాయకులు తీవ్రమైనటువంటి వివక్షను ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. వీరరాంపురం గ్రామంలో ఈరోజు పరిశీలన చేయడం జరిగిందన్నారు.గత పది సంవత్సరాలుగా దళిత పేటకు పోయేటువంటి రోడ్డు గుంతల మై మైవందని రాకపోకలకు తీవ్రంగమైన అంతరాయం కలుగుతుందని రెండు నుంచి మూడు అడుగుల లోతు లో గుంతలు ఏర్పడినాయని ఈ రోడ్డును అభివృద్ధి చేయుటకు గత పది సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేయగా గత ఐదు సంవత్సరాల క్రితం చిప్స్ తోలి వదిలేసారని వివరించారు.ప్రస్తుతం వరుస వర్షాల యొక్క ప్రభావంతో తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడి పెద్దపెద్ద నీటి కుంటలుగా మారినాయి అన్నారు.దళిత పేటలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఆటోలు టూవీలర్లు కూడా పోవటానికి సరైన రోడ్డు మార్గం లేదని తెలిపినారు గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సు వచ్చేదని ఈ బస్సు ఈ గుంతల రోడ్లలో నడపలేక సర్వీస్ను ఆపేసారని అత్యవసర పరిస్థితి వైద్యం కోసం వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడిచి పోవాల్సి వస్తుందని నడవలేని పేషెంట్లు గర్భిణీ స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దళిత వాడలో గుండా సాగర్ పైపులైన గ్రామం లేకపోతుందని కానీ దళితులు మాత్రం సాగరనీరు తాగే అర్హత నోచుకోలేదన్నా.గుట్టుపాటిపల్లి రోడ్డుకు లింకు చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని దళితవాడలో డ్రైనేజీ సౌకర్యం సాగరు తాగునీటి పాయింట్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళితులు కొండపోగు రాబర్ట్ నాగయ్య ఇస్మాయిల్ గోన నాగయ్య ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక రీచ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



నందలూరు, అక్టోబర్ 23, మండలంలోని టంగుటూరు ఇసుక రీచ్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇసుక రీచ్ కు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఇసుక రీచ్ నుంచి రోజు వారి ఎంత ఇసుకను తరలిస్తున్నారు, ఎవరెవరు తీసుకెళు తున్నారు, వంటి వివిధ ప్రశ్నలను ఇసుక రీచ్ ను నిర్వహించే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ మన జిల్లాలో పక్కాగా అమలు అవ్వాలని, ఇందులో ఎటువంటి అవకతవకలకు తావివ్వరాదని అధికారులను ఆదేశించారు.

# సిఎస్ డిటిని కలిసిన డీలర్ సంఘ ప్రతినిధులు.

నరసాపురం,అక్టోబరు23: నరసాపురం సివిల్ సప్లయ్స్ డిటి గా బాధ్యతలు స్వీకరించిన అయితం సత్యనారాయణను బుధ వారం నరసాపురం పట్టణం, మండల రేషన్ డీలర్ల సంఘం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈసందర్భం గా సంఘ అధ్యక్షుడు అధికారి వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కొనగళ్ళ బాబు, ట్రెజరర్ సర్వే శ్వరరావు సంఘ సభ్యులు బోకే ఇచ్చి సత్కరించారు. రేషన్ పంపిణీ ప్రతీ లబ్దిదారుడుకు చేరేందుకు డీలర్ల పూర్తి సహకారం అందించాలని పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావా లని డిటి సూచించారు.

# విద్య రంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు



హసన్ పర్తి మండలం అక్టోబర్ 23 ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై కదం తొక్కిన విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ సైన్స్ కాలేజ్ నుండి హన్మకొండ జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ హన్మకొండ కలెక్టరేట్ ముట్టడి, ధర్నా ఈనెల 27 లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇంద్ర పార్క్ నిర్వహిస్తాం వేలాది మందితో హైదరాబాదును దిగ్బంధిస్తాం పాల్గొన్న 3000మూడు వేల మంది విద్యార్థులు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల పెండింగ్స్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని ఎ.ఐ.ఎస్.ఎఫ్.హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ భాషా బోయిన సంతోష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 3000 మంది విద్యార్థులు భారీ ర్యాలీ తో కదం తొక్కుతూ హన్మకొండ కలెక్టరేట్ ను ముట్టడించి గంటసేపు ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బోయిన సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం వలన వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థుల పరిస్థితి కడు దయనీయంగా మారి ఉన్నత చదువులకు దూరం కావలసిన పరిస్థితి రాష్ట్ర విద్యార్థి లోకానికి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ విద్యార్థుల పట్ల, విద్య రంగా అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్కాలర్షిప్, ఫీజు మెంబర్స్ మెంట్, హాస్టల్ విద్యార్థుల మిస్ కాస్మోటిక్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని.. విద్యారంగం పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని కోరారు. నిధులు ఇవ్వకుండా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధిస్తామని అదేవిధంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని సంతోష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కుంటి వేణు, శ్రీనివాస్, జిల్లా నాయకులు %ఎ% సురేష్, %టా% మనోజ్,%వీ% సంపత్,%ఎ% అఖిల్, %ఖ% వినయ్, %ఎ% నరేష్, %ఛా% సాయి కాంత్, %వీ% గణేష్, %జష్ట% సాయి చంద్, %ఖ% చరణ్, %ఛా% బన్నీ, %టా% శ్రావణ్, లతోపాటు 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం: ధూళిపాళ్ల.



పొన్నూరు అక్టోబర్ 23. తెనాలి బాలిక మృతి ఘటన సందర్భంగా గుంటూరులో మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం గా ఉన్నాయని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రమ్య, ఆరుద్ర హత్యలు సందర్భంగా పర్యటనకు వచ్చిన లోకేష్, మాపై గతంలో కేసులు పెట్టారని మేము బాధితులను పరామర్శించడానికి వెళితే వాళ్ల కార్యకర్తలను పంపించి ఆందోళన చేయించారని ఎన్డీయే ప్రభుత్వంలో పోలీస్ ప్యారేడ్ గ్రౌండ్ లో జగన్ హెలికాప్టర్ లో దిగారు. గత ప్రభుత్వంలో హత్యలు, అత్యాచారాలు చేసిన వ్యక్తులను కాపాడిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. తాడేపల్లి జగన్ ప్యాలెస్ దగ్గర జరిగిన ఘటనలో వేణుగోపాల్ రెడ్డిని జగన్ కాపాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాలంటీర్లు వంటరి మహిళలపై అఘాయిత్యాలు చేస్తే జగన్ పట్టించుకోన్నాడా...? అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్న టైంలో జరిగిన ఘటనల్లో బాధితులను జగన్ ఎందుకు పరామర్శించ లేదని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు అన్నీ జగన్ వారసత్వం గా వస్తున్నాయన్నారు. అలాంటి ఘటనలను రూపు మాపటానికి ఎన్డీఏ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా హత్యలు, హత్యా చారాలు జరిగాయి. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. అధికారంకోల్పోయినప్పటి నుండి జగన్ లో అసంతృప్తి పెరిగిందని సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టసుఖాలను తెలుసుకోని ఈ రోజు లోకేష్ మంత్రి గా ఉన్నారు.అలాంటి లోకేష్ పై జగన్ చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. నేడు రాష్ట్రంలో జగన్ తిరుగుతున్నంత స్వేచ్ఛగా జగన్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతల పరిస్థితి లేదన్నారు.జగన్ అరాచకాలకి సపోర్ట్ చేసిన అధికారులు ఈ రోజు కేసులు చుట్టూ తిరుగుతున్నారు. ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజు లాంటి వ్యక్తిని సీఐడీ కార్యాలయం వేదికగా కొట్టారు. జగన్ ఈ రోజు రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతున్నావు అంటే అది చంద్రబాబు ప్రభుత్వం. నువ్వు పెంచి పోషించిన అసాంఘిక కార్యకలాపాలు, వ్యక్తులు, గంజాయి వల్లా సమాజంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి అన్నారు.బాధిత మహిళపై జరిగిన దాడి విషయంలో చెప్పకూడని అంశాలు మీడియా ముందుకు వచ్చి జగన్ మాట్లాడారు.ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ని గౌరవించడం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తప్పా...? అన్నారు. గతంలో జగన్ నమ్మి కోంత మంది కేసుల్లో ఇరుక్కున్నారు.. ఇప్పుడు ఉన్నవారు సైతం కేసుల్లో ఇరుక్కోనక తిప్పదూ. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో దిశా యాప్ పనితీరు శూన్యం. దిశా పేరుపై జగన్ డబ్బులు దోచుకున్నారు. దిశా యాప్ ని బలవంతంగా ఫోన్లో డౌన్లోడ్ చేయించారు. దిశా యాప్ ఉంటే ఎందుకు గత ప్రభుత్వంలో మహిళలపై దాడులు ఎందుకు జరిగాయని జగన్ పై ధూళిపాడు నిప్పులు చెరిగారు.

## పోలవరం వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం



పోలవరం ఏలూరు జిల్లా పోలవరం మండలం పోలవరం గ్రామంలో పట్టెడన్నం ఆకలితో ఉన్నవారికి పెట్టి వారి కడుపు నిండిన తర్వాత వాళ్ల కళ్ళల్లో ఆనందం చూసి ఆవేదనకు గురయ్యానని కంచర్ల విజయకుమార్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పోలవరం మహాత్మా గాంధీ గోదావరి ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధుల ఆశ్రమంలో అనాధలుగా ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టానని తెలిపారు. పుట్టినరోజు వేడుకలు, కథా కార్యక్రమాలకు ఇలాంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా ఆ దేవుడు ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. కనుక పుట్టినరోజు వేడుకలు ఇలాంటి వృద్ధుల మధ్య చేసుకోవడం పట్ల చాలా ఆనందాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

## సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని పాఠశాలలో విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 విద్యార్థులు రాసిన వ్యాసాలను 28.10.2024 రోజు వరకు ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. వ్యాసరచనలకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ఆన్లైన్ లో https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj 7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1: ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ వరకు (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం), కేటగిరి-2: డిగ్రీ అండ్ స్టూడెంట్స్ కు (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర)అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 28 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని అన్నారు.

## సిపిఎం సీనియర్ నేత సత్యనారాయణ మృతికి సంతాపం.



రాజవొమ్మంగి, అక్టోబర్ 23 సిపిఎం సీనియర్ నేత,సిఐటియు జిల్లా నాయకులు గుండెపోటుతో పూనెం సత్యనారాయణ(54) హఠాన్మరణం నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు సిపిఎం సిఐటియు మండల నాయకులు పి రామరాజు, టి శ్రీను,కె వెంకటలక్ష్మి,కె జగన్నాథం,కె సూరిబాబు, తదితరులు బుధవారం సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పూనెం సత్యనారాయణ అనేక ఏళ్లుగా సిపిఎం సీనియర్ నేతగా విలీన మండలాల్లో విశేష సేవలు అందించారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని పార్టీ కోల్పోయిందని,ఆయన మరణం పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

నార్పల, పశు వైద్యశాఖ అధికారులు బొందలవాడ, నడిమిదొడ్డి గ్రామాల్లో మేకలు, పొట్టేళ్ల పెంపకం దారులకు నట్టల నివారణ మందును బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయం అధికారిని డాక్టర్ లక్ష్మి హాజరయ్యారు. జీవాలకు నట్టల నివారణ మందు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను జీవాల పెంపకం దారులకు తెలిపారు. నట్టల నివారణ మందు పంపిణీ ఈనెలాఖరు వరకు పంపిణీ జరుగుతున్నట్టు, జీవాల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశు వైద్యులు డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.



## పోస్టాఫీసు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రేపల్లె అక్టోబర్ 23 రేపల్లె పోస్ట్ మాన్ అయిన అభిలాష్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ నాలుగు లక్షల 33 వేల ఎనిమిది వందలు సేకరించిన సందర్భం ఎక్సగా రేపల్లె సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఏడుకొండలు అభినందించారు బుధవారం పెద్ద పోస్ట్ ఆఫీసు దగ్గర జరిగిన పోస్ట్ ఆఫీస్ వారి ఆధ్వర్యం లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సు లో రేపల్లె సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్నెంట్ కే ఏడుకొండలు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లోని పథకాలు గురించి వివరించారు. అర్ డి,మరియు ఆడపిల్లల కొరకు సుకన్య సమృద్ధి యోజన పథకం మరియు పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు ఐపి పి బి ఆర్ మేనేజర్ రామిరెడ్డి , ఎం ఓ నరేంద్ర, కిరణ్ మరియు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు




## కమిషనరేట్ లో ఘనంగా గ్యార్మీ (జెండా) పండుగ.

**- పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించిన రామగుండం సిపి ....**

**- ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ....**

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....**

రామగుండం: రామగుండం:అక్టోబర్ 23. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్ , పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని మదర్స లో ఉండే పిల్లలకు సిపి బట్టలను అందచేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసీపీ ఏఆర్ సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్, సిఐ లు,ఇన్స్పెక్టర్స్ ,వివిధ వింగ్స్ లోని ఎస్ఐ లు సిబ్బంది ,ఎఆర్ సిబ్బంది,స్పెసిఅపాల్ పార్టీ ,హెూం గార్డ్స్ , ముస్లిం మతపెద్దలు , సోదరులు పాల్గొనారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎంపిటిసి రజిత చేరాలు ఈ రోజు సీతంపేట గ్రామం లో జాడి భిక్షపతి తల్లి జాడి పోసమ్మ, మృతి చెందగా విషయం తెలుసుకున్న సీతంపేట గ్రామ మాజీ ఎంపిటిసి రజిత చేరాలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జనగాం సారయ్య,గోల్లే రాజయ్య, కామెర తిరుపతి, గొల్లే రవి, బౌతు శ్రీను, బౌతు రమేష్, దుర్గం సమ్మయ్య, మంగలి శ్రీను,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## పొలం పిలుస్తోంది

(కాకుమాను అక్టోబర్ 23 మండల పరిధి బోడిపాలెం, కోతి వాని పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమమును నిర్వహించినట్లు మండల వ్యసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి మాట్లాడుతూ రైతులు పైరుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరి పైరు ల లో దోమ ఉన్నందున రైతులు ఇమిడా క్లోప్రిడ్ 2%ఎశ్రీ/శ్రీ% అనగా 200 లీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేయాలని చెప్పారు. రైతులు ప్రకృతి వ్యవసాయం కూడా పాటించాలి అని ప్రకృతి వ్యవసాయం ద్వారా నివారించడానికి ప్రయత్నం చేయాలని, ఆవు పేడ , ఆవు మూత్రం, వేపాకులను దంచి పిచికారి చేయడం వలన దోమ ఉధృతి తగ్గుతుందని మరియు రైతులకు ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియచేశారు. గ్రామ రైతులు తైవాన్ ఇంజన్లు మరియు టార్పాలిన్ పట్ట లు అడుగగా ప్రభుత్వం పరిశీలిస్తుంది.అవి త్వరలో రైతులకు అందిస్తారని తెలియచేశారు. ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు ఈ పంట రసీదు ను రైతు సేవ కేంద్రాల నుండి తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్ర్యమంలో వెటర్నరీ అధికారి యు. పరమాత్మ , బొడిపాలెం పంచాయతీ కార్యదర్శి పి. రమణయ్య , కోతి వాని పాలెం పంచాయతీ కార్యదర్శి కె. జాకబ్ డానియెల్ , విఎఎ కె. సౌమ్య మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## భీమారంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

హసన్ పర్తి మండలం అక్టోబర్ 23 హసన్ పర్తి సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ యాదవ్ అన్నారు. భీమారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయకు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. మంగళవారం హసన్ పర్తి మీడియా పాయింట్ జర్నలిస్టులు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి , సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం.సుభాష్ గౌడ్ ఇంటి నుండి భీమారం బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హైమద్, సందేల కిషోర్ దాడి చిరంజీవి సదానందం, ఓదెలు, సతీషు, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్ దేవ్ ,ఎర్ర కుమారు, సుమన్,తండమండ్ల శ్రీనివాస్ , పోగుల రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం....

**- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి..**

**- ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....**



రామగుండం: రామగుండం:అక్టోబర్ 23. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ, రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో లో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ వారు రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి క్యాంప్ ని ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ...అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బుల తో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము గా రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని మిమి ఆరోగ్య పరిస్థితి ని బట్టి ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు అనంతరం రక్తదానం చెసిన వారీకి ప్రశంస పత్రలను అందించి సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.బాస్కర్ , మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్సెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ మహేందర్,సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల పై సమీక్ష సమావేశం

రేపల్లె అక్టోబర్ 23 కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు పై మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహిస్తారని అనగాని సోదరుడు అనగాని శివప్రసాద్ తెలియజేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పై ఈ నెల 24వ తేదీ గురువారం రేపల్లె టీడీపీ కార్యాలయం నందు మ"2.30 ని"ల నుంచి 5 గం" ల వరకు మన రాష్ట్ర రెవిన్యూ,రిజిస్ట్రేషన్లు %డ% స్టాంపుల శాఖామాత్యులు "అనగాని సత్యప్రసాద్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించెదరు. ఈ సమీక్ష కు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విచ్చేయనున్నారు అని తెలియజేశారు మ"2.30 గం"లకు నగరం మండలంలి,మ"3 గం"లకు నిజాంపట్నం మండలం సా"3.30 గం"లకు రేపల్లె రూరల్ మండలంలి, సా"4 గం"లకు రేపల్లె టౌన్లి, సా"4.30 ని"లకు చెరుకుపల్లి మండలం ఓటర్లపై సమీక్ష జరుగుతుందన్నారు కావున ఈ సమీక్ష సమావేశం నకు జనసేన బిజెపి నేతలు, టీడీపీ లిగ్రామ,వార్డు అధ్యక్ష,కార్యదర్శి లు,బూత్ కన్వీనర్లు,యూనిట్,క్లస్టర్ ఇన్చార్జ్ లు,మండల కార్యవర్గం,నియోజకవర్గ కమిటీ నాయకులు,జిల్లా,రాష్ట్ర నాయకులు,ప్రస్తుత/మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు జెడ్పీటీసీ లు పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరుచున్నాము అని అన్నారు

## దొంగలు, రౌడీలను బైండవర్ చేసిన ఎస్ఐ మాధవరావు




(హనుమంతునిపాడు అక్టోబర్ 23 మండల పరిధిలో గతంలో పలుదొంగతనాలు, రౌడీయిజంచేసిన వ్యక్తులను హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు స్థానిక మండల తహసీల్దార్ ముందు హాజరు పరిచారు. వారు ఇక మీదట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండ వారిని తహసీల్దార్ దిలీఫ్ కుమార్ బైండవర్ చేశారు. వీరిలో నాలుగురు రౌడీయిజం చేసినవారు ఉండగా ఆరుగురు పలు దొంగతనాలకు పాల్పడిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీఫ్ కుమార్ మాట్లాడుతూ గతాన్ని వదలి ఇక మీదటైనా మంచి ప్రవర్తన కలిగిన ఉండాలని సూచించారు.ఇదే రోజు సాయంత్రం ఎస్ఐ మాధవరావు పలు వాహనాలను తనిఖీచేశారు. ఈ కార్యక్రమాలలో పోలీస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794